# మరదల్తో మంతనాలు ★

రచన:
"కరుణ"

అబ్బ! ఎన్నాళ్ళకెన్నాళ్ళకు కలసుకొన్నామండి! ఇంతకాలం నుండే ఎందుకు కన్పించటం లేదంటారా? అదేనండి! చెప్తాగా! ఈ మధ్యన మా ఆవిడ పార్కరుపెన్ను పాళీ విరిగిపోయిందండి! అదే! ఎలాగో చెప్తాగా! పండగకి అత్తారింటి కెళ్లానా? ఆ విషయాలు రాద్దామని దొంగతనంగా పెన్ను తీసి మా ఆవిడ చూసినా కనిపించని ఓ మూల కూర్చుని రాస్తున్నానండి! ఇంతలో పెనుగాలిలా రయ్ రయ్‌ని వచ్చి "ఏమయ్యోవ్" అని గర్జించిందండి. ఇంకేముంది? నేను అదిరిపోయేను. నా అదిరిపాటుకు కాస్తా పెన్ను ఎగిరి క్రిందపడి పాళీముక్కు కాస్త విరిగి వూరుకొంది. ఇక చూసుకొండి. మా ఆవిడ నామీద కారాలు మిరియాలు నూరటం ప్రారంభించింది. 'అది కాదే' అని ఏదో సంజాయిషీ యివ్వబోతున్న నా నోటిమీద ఒకటి వేసినంత పనిచేసి 'ఏది కాదయ్యా! మా నాన్న వాళ్ల నాన్నగారు ఎంతో ముద్దుగా ఆయనకిస్తే నాకాయన ఇచ్చేరు. దాన్ని కాస్తా నీ పొట్టన బెట్టుకొన్నావ్! నా కదంతా తెలీదు కాని ముందా పాళీ వేయించు, ఎలా వేయిస్తావో' అంది. నేనేం చేస్తాను. అయ్యా! మీరే చెప్పండి. నేనేం చెప్పగలనండి! నెమ్మదిగా మా ఆవిడ ఎదుట వినమ్ర భావంతో శిరసు వొంచి "హే! చానా! క్షమించు! ఏదో నా పొరబాటుకి గ్రహపాటు తోడయి అదిరిబాటుతో పెన్ను పాళీ విరిగిపోయింది తప్పే! కాని దానికి పాళీ వేయించగలిగే స్తోమత నాకు లేదు—కాదూ కూడదంటే వారం రోజులు భోజనం వంటిపూటే చేస్తాను," అని విన్నవించుకొన్న మీదట ఆమె కొంచెం శాంతించి "మిగిలిన పూట కూడ ఎందుకు దండగ" అంది. ఏం చేస్తాను? ఒప్పుకొన్నానండి. తర్వాత నెమ్మదిగా మా కోమలమ్మ మొగుడు నడిగి ఒక సిరాబుడ్డి కలం పుచ్చుకొన్నాను. కాని శని రోజులండీ! ఏం చేస్తాం చెప్పండి? అదృష్టం బాగులేకపోతే గడ్డిపోచే పామై కరుస్తుందిటండి? అలా అయింది నా పని. తెల్ల కాగితం మీద నా భోగట్టా రాసి 'చిత్రగుప్తుల' వారికి నివేదించుకొన్నానా మీకందిమ్మని ఊహు! ఆయనకి వినిపించలేదో, నా నివేదన ఆయనవరకూ రాలేదో మధ్యన వో భోగట్టా మీకు చేరనే లేదు. ఏం చేస్తాం బాబూ? రోజులు బాగా లేవు. పోన్లెద్దురూ! తిరిగి విన్నవించుకొంటాగా? పండగకి పిలిస్తే వెళ్లాం గదండి! ఏం తోచక గదిలో కూర్చుని చిత్రగుప్త తిరగేస్తున్నానండి. ఇంతలో

"బావయ్యోవ్—" చూసారా! చూసారా! మా మఱదలు సూర్యాకాంతంగారు నన్నెంత చక్కగా పిలుస్తున్నాదో! అసలు వాళ్లింట్లో వాళ్ళందరికీ అలవాటండీ! మా ఆవిడ 'ఏమయ్యోవ్!' అంటుందా? మా మఱదలు, మా బావమరిది 'బావయ్యోవ్' అంటారా? ఇక మా అత్తగారూ, మామగారూ 'అల్లుడయ్యోవ్!' అంటారు. అంతకీ వాళ్ళమ్మాయిని చేసుకొన్నందుకీ జన్మ ఇలా గడిచి పోవాల్సిందే. 'బావయ్యోవ్' తిరిగి అరిచింది మా మఱదలు హార్బరు సైరనులా.

"ఏం సూరీ!" అక్కసుకొద్దీ, కోపంగా, వెక్కిరిస్తూ అనేసానండి. ఇక చూసుకొండీ! ఆవిడగారికి వుప్పెనలా వచ్చేసిందండీ కోపం.

"ఏం బావయ్యా! సూరీ అంటావ్! అలా పిలవకపోతే మానేయ్! తెలిసిందా?" ముక్కు నరాలు ఎగరేసుకుంటు అంది. చూడండయ్యా! ఆవిడ నన్ను "బావయ్యా, బావయ్యోవ్" అని పిలవొచ్చు—నేను మాత్రం 'సూరీ' అని పిలవకూడదట!

"మరేమని పిలవమంటావ్ మఱదలా?" అన్నాను నవ్వుతూ, చెప్పొద్దూ! మా ఆవిడతో కంటె నేను మా మఱదల్తోనే ఎక్కువగా చనువుగా, ఫ్రీగా ధైర్యంగా మాట్లాడ్తానండి.

"తెలీదేం?" అబ్బ! అదోరకం గమ్మత్తుగా కళ్లూ, మూతి తిప్పేసిందండి. అస్సలు నిజంగా ముఖకవళికల్ని ప్రదర్శించటంలో ఆడవాళ్ళదే అగ్రతాంబూలం! అందులోనూ ఆంధ్ర ఆడవాళ్లది.

"తెలీదు సూ—" మాట పూర్తిచేయలేక పోయేనండి. ఎందుకని అడిగేస్తున్నారు. అయ్యో! కొంచెం కూడ ఆలోచించరండి. ఆ మాత్రం తెలీదండి! అసలు మన తెలుగు దేశపు బావలందరికీ తెలియాల్సిన విషయమండి. మఱదలు వుడుకుమోత్తనంగా, కోపంగా, కొంటెగా విసరిన చూపు చూస్తే ఏ బావకు నోటంట ఏ మాట వస్తుందండీ.

"ఆఁ! అదదీ అలా వుండాలి మఱదలు పిల్లా!" తెలుగు దేశం మఱదలు పిల్లలికీ జై—అని మనసులోనే అనుకొన్నానండోయ్! పైకంటే అసలే ఆంధ్రా వాళ్ళకి అతిశయం అని పేరుపడ్డామా!

"బావయ్యా! నన్ను పిలిస్తే 'పాపా!' అని పిలువ్, లేదా మానేయ్!" అంది బుంగమూతి పెట్టి, నిఝంగా ఆ మూతిని ముద్దాడా లనిపించిందండి. కాని, మా ఆవిడ చూస్తే...అమ్మో! ఇంకేమన్నా వుందా! వెంటనే యుద్ధవార్త ప్రకటించదూ? అసలు మా మఱదల్తో మాట్లాడకపోతే తోచదు కదా! అందుకని అది ఏ వరాలు కోరినా యిచ్చేయటానికి సిద్ధం.

"అలాగే పిలుస్తాను. కానీ..." మాటలోనే అందుకుంటారండీ ఈ ఆడవాళ్లు. ఖర్మం పూర్తిగా మాట్లాడ్తే ఏ మాట అనేసామో అని భయం

"ఊఁ! కాని?" అచ్చం లాయరులా ప్రశ్నించిందండి!

"కానీ, నన్ను మాత్రం 'బావయ్యా, అని పిలవకేం?" మాట పూర్తిచేసానో, లేదో యిక చూసుకొండీ నామీద విరుచుకు పడింది. "మా అక్కయ్య నిన్ను 'ఏమయ్యోవ్!' అనొచ్చు! మా నాన్న-అమ్మ నిన్ను 'అల్లుడయ్యా' అన్నా ఫర్వాలేదేం? నేను మాత్రం 'బావయ్యా' అనకూడదూ? " అబ్బ! అసలు ఈ ఆడవాళ్ల బుర్రలు దేంతో చేసారో కాని, ఖలేగా వాదిస్తారండి! అసలు దానికి

అన్నాను. కాని ఎంతలోకీ ఆలోచన తట్టటంలేదు. ఖర్మం వుత్తరం ముఖం నేనూ, నాముఖం మా మఱదలు చూస్తు అరగంట కాలక్షేపం చేసాను. ఎందు కంటారా! అదేనండి టైము పదిగంటలు అయిందికదా భోజనానికి కేకేస్తారేమో అని. కాని ఖర్మం వంటింట్లోంచి పిలుపు యింకా రెండుగంటల్లోపు వచ్చేటట్లు లేదు. ఏంచేస్తాం, చివరకు మా మఱ దల్తో "పాపా! యిడుగో నువ్వొకసారలా వెళ్లిరా! ఈ లోపున ఆలోచించి ఈ వుత్తరంరాసిన దుర్మార్గులెవరో వివరిం చెద" అన్నాను. మా మఱదలు ఏ ముహూర్తానవుందోకాని "సరే బావయ్యా! కాని, మళ్ళీ అర్ధగంటలో వస్తా. ఈ లోపుగా కనిపెట్టలేకపోతే" వార్నింగ్ యిచ్చేసి వెళ్లిపోయింది. కాని అరగంట లో ఈ సమస్యను తేల్చటం సాధ్యమా? అయినా ప్రయత్నం చేద్దామండీ! పురుషప్రయత్నానికి లోటుండకూడదు.

"ఒరే కిష్టిగా! - కిష్టి" అంతవరకూ వాడు గదిలో మంచంక్రిందే వున్నా డండోయ్! నేను పిలవగానే "ఏం బావ య్యోవ్" అన్నాడు. చెవులు గింగిరు మన్నాయి. కొత్తశబ్దం "బావగారయ్యా" ఆహా! కిష్టిగా! బాలకవీ! నాలుగు కాలాలపాటు చిరంజీవివై వర్ధిల్లరా! అని మనసులోనే దీవించేసానండీ! తర్వాత నా కార్యసాధన కుపక్రమించే నండోయ్!

"కిష్టిగా! నేనూ మరే కొన్ని ప్రశ్న లడుగుతానూ జవాబులుచెప్పు"

"సరే" అన్నాడు జారిపోతున్న లాగు మీదికి లాక్కొంటు.

"చూడు! పాప ఎవరినైనా ప్రేమిం చిందా?"

వాడు అర్ధంకానట్టు ముఖంపెట్టి "ప్రేమా! అంటె" అన్నాడు. చచ్చేం ప్రేమనేది ఏమిటా, అదెంత అగాధమో అయ్యబాబోయ్! ఎందఱో కవులు ఆ పదానికర్థం నిర్వచించటంలో చిత్తుగా వోడిపోయారుకదా. నేను లాగు జారి పోతున్న పరివాడి కర్థమయేటట్లు ఏ భాషలో చెప్పటం? మీరే చెప్పండి ప్రేమ - పెళ్లాం - ప్రేయసి - అంటే ఏమిటో తెలియని కుఱ్రవాడికి వాటర్థం ఎలా బోధపర్చటం చెప్పండయ్యా! ఆలోచించేను. చివరకు చక్కటి వుపాయం తట్టిందండోయ్!

"చూడు కిష్టిగా! మీ అక్కయ్య అంటె మీ పెద్దక్కయ్యని నేను పెళ్ళి చేసుకొన్నానా"

"అవును అయితే" గుడ్లు మిటకరిం చేడు.

"దీన్నే ప్రేమంటారు. తెలుసా? యిప్పుడుచెప్పు! పాప ఎవరినైనా ప్రేమిం చిందా" అడిగేసానండి! అబ్బ! ఎంత తెలివిగా వాడికర్థమయేభాషలో చెప్ప గల్గేను.

"లేదుగా యింకా" అంటె వాడి వుద్దేశం మా మఱదలుకింకా పెళ్లి కాలే దని. చచ్చేం, యిక వాడికి బోధపర్చటం నాతరంకాదు.

"అదికాదురా! చూడు ఈ వుత్తరం ఎవరిచ్చేరు మీ పాపకి?

"నేను" జవాబు విని అదిరిపడ్డా నండోయ్! శివ శివ ఏ దేశచరిత్రలోనూ లేనివి యిదేమిటి? "ఓరి అప్రయోజ కుడా! అక్కకి ప్రేమలేఖ వ్రాస్తువురా" వాడిచెవ్వు మెలిపెట్టేసానండీ!

"అబ్బే! నేనురాయలేదు బావగా రయ్యా! నాకు రాయటం చేతకాదుగా" అన్నాడు వాడు అరున్నొక శృతిలో!

"మరి? ఎవరురా సెరు?" అర్థంగాక చెవి వదిలేస్తూ అన్నాను. వాడు పరు గుచ్చుకొంటూ "ఎదురింటి ఏడు కొండలు" అనేసాడు

వెరీగుడ్ సమస్య తీరిపోయింది. హంతకుడిని కనిపెట్టేసానండోయ్! మా మఱదలు సూర్యాకాంతానికి కాదు మా పాపకి ప్రేమలేఖవ్రాసిన చోరాగ్రేసర చక్రవర్తిని కనిపెట్టేసానండోయ్!

"పాపా! హోయ్ పాపా!" హుషారు పట్టలేక గావుకేక పెట్టేసానండి.

"ఏం బావయ్యా!" మా మఱదలు గారె ముక్క తింటువచ్చి అడిగింది. చెప్పొద్దూ! నాకు ఆ గారెను చూసేసరికి మనసు పూరుకోలేదు. అదే! ఎవరికూరు కొంటుందండీ! ఆఁ?

"ఇదిగో పాపా! నీ కుత్తరంవ్రాసిన వాడెవరో కనుక్కొన్నాను" మాటను మధ్యలోనే అందుకొందండీ మా మఱ దలు.

"అయితే చెప్పు"

"అబ్బే! అలా చెప్పేస్తే ఎలా?"

"మరెలా చెప్తావ్" రెండు జడల్లోని వొకజెడని వేలికిచుట్టుకొంటు అడిగింది.

"మరేం-మరేం" అబ్బ!! ఎలాగండి! స్వంత మఱదలుని గారెముక్క అడ గటం-అందులో ఎంగిలి గారెముక్క నెలా అడగటం.

"సరె! భోజనంచేసింతర్వాత చెప్దువు గాని రా!" అంటు నా చెయ్యిపట్టుకు లాక్కెళ్తోంది. అంత ప్రేమగా విశ్వా సంగా నా చెయ్యిపట్టుకు లాక్కెళ్తున్న మఱదలు పిల్లకి నాకు తెలిసినవిషయం చెప్పకపోవటం. ఛీ ఛీ! తెలుగుదేశం బావలకే అవమానంకదండీ! మఱదలు పిల్లని లంచం కోరడంలో తప్పు లేదను కొండి! అయినా చెప్పలేకుండా వూరుకో లేనండీ! క్షమించండి చెప్పేస్తా! అలా లాక్కెళ్తున్న మఱదలుని వొక్కసారి ఆపి, దగ్గరకు తీసుకొని నెమ్మదిగా ఆమె చేతిలో "వుత్తరం రాసినవాడు ఎదు రింటి ఏడుకొండలు" అనేసాను! ఆమె నవ్వుతోంది. ఎందుకో! నాకేం అర్థం గాలేదు. ఎందుకు చెప్మా? అబ్బొ! అసలే ఆకలేస్తోందండి! యిక ఆలోచ నేమి స్తుంది! మీరుకూడ భోజనాలు చేసి రండి! తిరిగ్గా మనం, మనం ఆలోచించు కొందాం! అన్నట్టు యిదంతా భోగినాడు జరిగిందండోయ్! వస్తా! ఆకలేస్తోంది.

★